క్లుప్తంగా

నాటిన ప్రతిమొక్కను కాపాడాలి



ఆర్మూర్‌టౌన్: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్ అన్నారు. పట్టణంలోని పిప్రిరోడ్డులో గల నర్సరీలో పెంచుతున్న మొక్కలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మొక్కలను నాటి రానున్న తరాలకు మంచి వాతావరణం అందించాలన్నారు. వ్యాపారులు తమ దుకాణల ముందు నాటిన మొక్కలను ప్రతిరోజు నీరుపోసి, సంరక్షించాలన్నారు. మున్సిపల్ డీఈ భూమేష్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



రెంజల్(బోధన్): మండలంలోని నీలా చిన్న వాగు వద్ద సీసీ సైడ్‌వాల్, రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ లలితా రాఘవేందర్‌తో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఎంపీటీసీ స్వప్న, రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్, నీలా విండో చైర్మెన్ ఇమాంబేగ్, వైస్ ఎంపీపీ యోగేశ్, బీఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, రఫీక్, రాంచందర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

ధ్యాన సదస్సుకు తరలిరండి



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలోగల రామాలయంలో శనివారం నిర్వహించనున్న పత్రీజీ ధ్యాన మహిళా సదస్సుకు మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిరమిడ్ స్పిచ్యువల్ సొసైటీ మూమెంట్ ఇన్‌చార్జి తల్వార్ రమేష్ కోరారు. ఈమేరకు శుక్రవారం కార్యాక్రమ ఆహ్వాన పత్రికను మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్‌కు అందించారు. ఉదయం 8గంటల నుంచి రాత్రి 9గంటల వరకు, ఆదివారం ఉదయం 5గంటల నుంచి సాయత్రం 5గంటల వరకు ధ్యానంపై మహిళలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

స్పీకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం



వర్ని: రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని వర్ని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెలగపూడి గోపాల్ హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస్తవాలను తెలుసుకోకుండా అసత్యపు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. వాస్తవాలను గుర్తించి మాట్లాడాలన్నారు. నాయకులు బాలరాజు, రాజు, సాయిబాబా, కరీం, వీర్రాజు, గిరి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల చీమన్‌పల్లి గిరిజన సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జైలానీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని నాగన్‌పల్లి గ్రామంలో శుక్రవారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బోధన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిజినల్ మేనేజర్ శంకర్ హేంబ్రమ్ మాట్లాడుతూ.. ప్రజలందరు పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, ఇన్సూరెన్స్ స్కీంలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సర్పంచ్ సుష్మ శ్రీనివాస్, డిప్యూటీ రీజనల్ హెడ్ శివకోటయ్య, సీనియర్ మేనేజర్ దామోదరరెడ్డి, వెంకట్ శేఖర్ పాల్గొన్నారు.

జెండా ఎగురవేసి.. మిఠాయిలు పంచి..

- ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



నందిపేట తహసీల్దార్ కార్యాలయంలో..



మోస్రా మండల పరిషత్ కార్యాలయంలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు సంబురంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లోగల ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. మిఠాయిలు పంచుకున్నారు. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. బోధన్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అమరవీరుల స్తూపం వద్ద అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ తల్లీవిగ్రహానికి పూల మాలలు వేశారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

పలు మండలాల్లో స్థానిక బీజేపీ నాయకులు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి, సంబురాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

బాల్కొండ, బోధన్, ఆర్మూర్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు మండలాల్లో పార్టీ శ్రేణులు కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ చిత్రపటం ఏర్పాటు చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు చోట్ల సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తొలి, మలి దశ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల అకాంక్షను గుర్తించి, అమరుల ఆత్మ బలిదానానికి చలించిన సోనియాగాంధీ, ఎన్ని అవాంతరాలు ఎదురైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు. సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఈ ఉత్సవాలు జరిపినట్టు తెలిపారు.



రెంజల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద..



నవీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద..



డొంకేశ్వర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కమ్మర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పస్క నర్సయ్య



బోధన్‌లో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ నేతలు



శ్రీనగర్ గ్రామంలో..



బాల్కొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



ఆర్మూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...



వేల్పూర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



బోధన్ పట్టణంలో..



వేల్పూర్ సొసైటీ కార్యాలయం వద్ద..



సాలూరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



మాక్లూర్‌లో వేడులు నిర్వహిస్తున్న బీజేపీ నేతలు



బాల్కొండలో బీజేపీ ఆధ్వర్యంలో



నందిపేటలో బీజేపీ కార్యాలయం వద్ద..

రూ. వేల కోట్ల నిధులతో నియోజకవర్గ అభివృద్ధి

- బోధన్ ఎమ్మెల్యే షకీల్

బోధన్: తొమ్మిదేళ్ల కాలంలో రూ. వేల కోట్ల నిధులతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు పూర్తిచేశామని బోధన్ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల అవసరాలు, ఆపత్కాలంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పట్టించుకోకుండా, ఎన్నికలొస్తున్నాయని మళ్లీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి జరుగలేదని, ఆరోపణలు చేస్తున్న విపక్ష పార్టీల నాయకులు 20రోజుల పాటు కొనసాగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరై తెలుసుకోవాలని సూచించారు. గతంలో కంటే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి పథంలో ఉందన్నారు. యాసంగీ సీజన్‌లో పండించి రైతుల వరి ధాన్యాన్ని నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఈనెల 9న బోధన్‌లో 600 మంది పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు పంపిణీ చేస్తామని, వీరికి ఇంటి నిర్మాణానికి రూ. 3లక్షల మంజూరు చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులు రూ. 17 కోట్ల వరకు త్వరలోనే మంజూరవుతాయని తెలిపారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితయాదవ్, ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్, జెడ్పీటీసీ లక్ష్మి గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బోధన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

త్యాగాలు అమరులవి.. భోగాలు నాయకులవి..

రెంజల్(బోధన్): నీళ్లు, నిధులు, నియామకాల కోసం అమరులు త్యాగాలు చేయగా, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో భోగాలు మాత్రం నాయకులు అనుభవిస్తున్నారని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఆరోపించారు. తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్షా దివస్‌ను ఈ నెల 2 నుంచి 12వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెంజల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రాంచందర్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా కమిటీ జిల్లా ప్రతినిధులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో అవినీతి, బయట శక్తుల ప్రాబల్యం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయకులు రాజేశ్వర్, పుట్టి నాగన్న, నసీర్, ఒడ్డెన్న, పెద్దులు, సాయిలు, గంగాధర్,నరేందర్, భూమన్న, బీడీ కార్మికులు పాల్గొన్నారు.



రెంజల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ప్రజాపంథా నాయకులు

తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం

- బ్రాహ్మణపల్లిలోని కేంద్రానికి నెలరోజులుగా తాళం
- పట్టించుకోని అధికారులు

ఎడపల్లి(బోధన్): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నెల రోజులకు పైగా అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేసి ఉంది. రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని కూడా కేంద్రాన్ని తెరవలేదు. ప్రభుత్వ పాఠశాలలకు సెలవులతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సెలవులని చెప్పి, నిర్వాహకులు కేంద్రానికి తాళం వేసి ఉంచారు.

కానీ చుట్టుపక్కల గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచి ఉంచడం, బ్రాహ్మణపల్లిలో కేంద్రం తాళం వేసి ఉండడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. నెలల తరబడి కేంద్రానికి అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో పరిస్థితి ఇలా తయారైందని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో నిరుపేదలకు అందాల్సిన పాలు, గుడ్లు, పౌష్టికాహారం పక్కదారి పడుతుందన్నారు. కేవలం తప్పుడు నివేదికలు ఇచ్చి అంగన్‌వాడీ కేంద్రం నడుస్తున్నట్లుగా రికార్డులు సృష్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దీనిపై సమగ్ర విచారణ జరిపి లబ్ధిదారులకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

బ్రాహ్మణపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న అంగన్‌వాడీ కేంద్రం





పర్యవేక్షణ లేకనే..

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూడా అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరవలేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే పరిస్థితి ఇలా తయారైంది. కాగితాలపైనే కేంద్రం నిర్వహిస్తున్నట్లు చూపెడుతున్నారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్యే షకీల్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళుతాను.

–లక్ష్మి రాజేందర్‌రెడ్డి,
సర్పంచ్, బ్రాహ్మణపల్లి

ధాన్యం కొనుగోళ్లలో అవినీతిని అరికట్టండి



నందిపేట: ధాన్యం కొనుగోళ్లలో అవినీతి, అక్రమాలను అరికట్టి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కుద్వాన్‌పూర్ రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని కుద్వాన్‌పూర్ రైతులు శుక్రవారం గ్రామంలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సొసైటీ సిబ్బంది, కొందరు రైస్‌మిల్లర్లు కుమ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. క్వింటాలుకు 10కిలోల కడ్తా తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి అవినీతి నాయకులు, అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 – అహింస (తెలుగు) 9.50, 6.45, 10.10
ఫాస్ట్ ఎక్స్-3డీ 1.15
చక్రవ్యూహం – 4.15

స్క్రీన్-2 – 2018– 9.50, 10.20
బిచ్చగాడు(2) –1.00, మేమ్‌ఫేమస్ –4.15, పరేషాన్ – 7.25

స్క్రీన్-3 – నేను స్టూడెంట్ సర్ – 10.15, 7.40, 10.30,
అహింస– 1.05, 2018– 4.30

స్క్రీన్-4 – స్పైడర్‌మాన్ అక్రాస్(తె)– 10.00, 4.10 (ఇంగ్లిష్) – 1.05, 7.15, 10.20

సంక్షిప్తం

ముగిసిన కంటి వెలుగు శిబిరం



పెర్కిట్(ఆర్మూర్): మండలంలోని సుర్బిర్యాల్ లో కంటి వెలుగు శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని జీపీ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. సర్పంచ్ సవిత, గణేష్, ఉప సర్పంచ్ మంచిర్యాల రాము పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్‌కు ఎంపిక

బోధన్‌టౌన్(బోధన్): నిజామాబాద్‌లో నిశితా డిగ్రీ కళాశాలలో గురువారం హెచ్‌ఆర్‌హెచ్ కంపెనీ నిర్వహించిన కళాశాల ప్రాంగణ సెలక్షన్స్‌లో ఉషోదయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రియాంక, సుప్రజలు ఎంపిక అయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం ఉషోదయ విద్యాసంస్థల డైరక్టర్ దుష్యంత్ వారిని అభినందించారు

ఎస్‌బీఐ సేవాకేంద్రం ప్రారంభం



నవీపేట: మండలంలోని కమలాపూర్‌లో శుక్రవారం ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఎస్‌బీఐ నవీపేట బ్రాంచ్ మేనేజర్ విఘ్నేష్ ప్రారంభించారు. మ్యాక్స్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్ రాచకొండ దేవాగౌడ్ శుక్రవారం భూమిపూజ చేశారు.

ప్రొసీడింగ్ కాపీ అందజేత

సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ రూ.ఐదు లక్షల నిధులు మంజూరు చేశారని ఉపసర్పంచ్ కొడిగెల రఘువాస్ తెలిపారు. నిధుల మంజూరు పత్రాన్ని సంఘం ప్రతినిధులకు గ్రామంలో అందజేశారు.

బోరుబావి తవ్వకం..



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయం వద్ద శుక్రవారం మాజీ జెడ్పీటీసీ జోగు నర్సయ్య దంపతులు స్వంత ఖర్చులతో బోరు బావిని తవ్వించారు. బీసీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.